ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 24 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


# ఇంటర్ ఫెయిల్ కావడంతో విద్యార్థి మృతి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23 ఇంటర్మీడియట్ పరీక్షల్లో అయినా నేపథంతో మనోవేదన గుర్రై ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో జరిగింది. బిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన పూజా రెడ్డి (17) ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత ఫలితాల్లో ఫెయిల్ కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థిని కి తల్లిదండ్రులు లేకపోవడంతో నానమ్మ దగ్గర ఉంటుంది. విషయం తెలుసుకున్న గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పండుగ వాతావరణాన్ని తలపించిన

# రైతు మహోత్సవం వేడుక



- ఉత్సాహంగా పాల్గొన్న అన్నదాతలు
- ఆధునిక సాగుపై సలహాలు, సూచనలు అందించిన శాస్త్రవేత్తలు, నిపుణులు
- విశేషంగా ఆకట్టుకున్న వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లు
- నూతన సాగు పద్ధతులపై అనుభవాలను పంచుకున్న ఆదర్శ రైతులు
- సందేహాలను నివృత్తి చేసుకున్న ఐదు జిల్లాల రైతులు
- కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్ల సందర్శన

4



## అర్హత కలిగిన కుటుంబానికి

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23.** బుధవారం లింగం పేట్ మండల కేంద్రం లోని బిసి కాలనీ కి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. తాను కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ ను తొలగించి, అదే స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.



# రైతు సదస్సులో 1080 దరఖాస్తులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 23 లింగంపేట్ మండలంలో జరుగుతున్న రైతు సదస్సులలో రైతులు సమర్పించిన దరఖాస్తులను క్యాటగిరి వారీగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు సదస్సుల దరఖాస్తుల పొందుపరచడం తీరును కలెక్టర్ పరిశీలించారు. మండలంలో ఇప్పటి వరకు 10 రెవిన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినట్లు, ఇప్పటి వరకు పలు రకాల సమస్యలపై 1080 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. సదస్సుల అనంతరం దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సిబ్బంది ఫుల్ ఫలితాలు నిల్

### బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది ఫుల్, ఫలితాలు నిల్ కారణాలు ఏమిటి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్న తల్లి తండ్రులు




3



## ఆకాండ హరినామా సప్తాహ ప్రారంభం

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 23** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద అఖండ హరి నామ సప్త బుదవారం ప్రారంభించారు. ఈ సప్తా కార్యక్రమం 7 రోజులు పాటు కార్యక్రమం ఉంటుందని, ప్రతి రోజు ఒక మహారాజ్ తో కీర్తన ప్రవచనం ఉంటుందని గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్ని సప్తహ కార్యక్రమం పాల్గొనాలని సూచించారు. ప్రతి రోజు హరిపట్, ప్రవచనం, కాక్డా , ప్రత్యేక పూజలు, హారతి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హుల పరిశీలన

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారుల అర్హులను గుర్తించేందుకు,గ్రామ ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ ప్రభాకర్ చారీ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఇల్లులేని నిరుపేదలకు ఇట్టి పథకం వర్తింపజేయాలని దాంట్లి భాగంగానే రీ వెరిఫికేషన్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు సూచించిన మేరకు లబ్ధిదారులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేసిన వారి పేర్లను లిస్టు నుంచి తొలగిస్తామని ఆయన సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.

## ఉగ్రదాడి హేయమైన చర్య



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జాతి ఐక్యతను చాటుదాం పహాల్గాం లో రాక్షసుల రాక్షసకాండను భారతజాతి ముక్తకంఠంతో నిరసన తెలపాలని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.భరతభూమిపై పాక్ ప్రేరిత ఉగ్రవాదుల భరతం పట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అమాయక హిందూ ప్రజలను అమానుషంగా హత్యచేసిన, చేయించిన వారి అంతు చూడాలని ఆయన అన్నారు. పహాల్గాం ఘటనకు సంఘీభావంగా జాతి ఐక్యత చాటాలని జగన్ కోరారు.

# రాజంపేట మండలంలో బెల్ట్ షాపుల దందా జోరు

### అక్రమ మద్యం అమ్మకాలపై అధికారుల నిర్లక్ష్యం

**రాజంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నడుస్తున్న ఈ షాపుల నిర్వాహకులతో అధికారులు సంబంధాలు నెరపుతూ నెలవారీ మామూలు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో మద్యం ముంచెత్తుతున్న జీవితాలు పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. వీటిలో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిసలవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మద్యం అలవాటు కారణంగా కొందరు యువకులు నేరస్తులుగా మారి వివిధ కేసుల్లో చిక్కుకుంటున్నారు. ఈ బెల్ట్ షాపులు గ్రామీణ యువతను నీతిమాలిన దారిలోకి నడిపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తంరాజంపేట మండలంలో బెల్ట్ షాపుల దందా జోరు:

### అక్రమ మద్యం అమ్మకాలపై అధికారుల నిర్లక్ష్యం



రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నడుస్తున్న ఈ షాపుల నిర్వాహకులతో అధికారులు సంబంధాలు నెరపుతూ నెలవారీ మామూలు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామాల్లో మద్యం ముంచెత్తుతున్న జీవితాలు

పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. వీటిలో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిసలవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మద్యం అలవాటు కారణంగా కొందరు యువకులు నేరస్తులుగా మారి వివిధ కేసుల్లో చిక్కుకుంటున్నారు. ఈ బెల్ట్ షాపులు గ్రామీణ యువతను నీతిమాలిన దారిలోకి నడిపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడానికి తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



"బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ షాపులు గ్రామాలను నాశనం చేస్తున్నాయి," అని ఓ గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించి, అక్రమ బెల్ట్ షాపులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ప్రభుత్వం జోక్యం అవసరం

రాజంపేట మండలంలోని గ్రామాల్లో మద్యం దందా అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపి, యువతను మద్యం బానిసత్వం నుంచి కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడానికి తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

"బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ షాపులు గ్రామాలను నాశనం చేస్తున్నాయి," అని ఓ గ్రామస్తుడు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించి, అక్రమ బెల్ట్ షాపులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ప్రభుత్వం జోక్యం అవసరం

రాజంపేట మండలంలోని గ్రామాల్లో మద్యం దందా అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపి, యువతను మద్యం బానిసత్వం నుంచి కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహాల్గాం ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా బుధవారం నాగిరెడ్డి పేట్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఘటన పిరికి పందర్య అని ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చదరగుట్టలేరని,దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు,దేశ విచ్చిన్నం కోసం ఉగ్రవాదులు కుట్రపడినట్లు తెలిపారు. టూరిస్ట్ ప్రదేశమైన పహాల్గంలో ఉగ్రవాద దాడులలో 27 మంది టూరిస్టులు మృత్యువాత పడ్డారని,ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు వారి కుటుంబ సభ్యులకు బీజేపీ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుమడుపు శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు, నాయకులు అంజయ్య,కిషన్,గణేష్ భాస్కర్,విష్ణు,రాజు,తదితరులు పాల్గొన్నారు.




## కొండాపూర్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్గొండ సొసైటీ

**రాజంపేట, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆర్గొండ పరిధిలో బుధవారం కొండాపూర్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆర్గొండ సొసైటీ చైర్మన్ కంది శివరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సదాశివనగర్ చైర్మన్ సంగ్యా నాయక్, రాజంపేట మండల తహసీల్దార్ సతీష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మధుకర్, రాజు, చిన్నసాయిలు, మండల వ్యవసాయ అధికారి శృతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజు, సాయిగౌడ్, గ్రామ వ్యవసాయ అధికారి రజిత, కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీజ, కారోబార్ భద్రప్ప, సొసైటీ కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. అధికారులు జొన్నల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రైతుల శ్రమకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



# విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్ పాల్గొన్నారు

**నిజామాబాదు రూరల్ ఆర్ సి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** విద్యాశాఖ కార్యదర్శి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న. పేట –టీ ఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్ నిజామాబాద్ జిల్లా తరుపున విన్నవించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు పేట టీ ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రాఘవరెడ్డి, కృష్ణమూర్తి గౌడ్ కు నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తరపున వ్యాయమ ఉపాధ్యాయుల తరుపున ధన్యవాదాలుపేట టీ ఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ,డాక్టర్ రాఘవరెడ్డి కృష్ణమూర్తి గౌడ్ గార్లకు నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం పక్షాన నమస్కారాలు ఈరోజు ప్రభుత్వం అన్ని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరుపనున్న సందర్భంలో నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు తరపున విన్నపం. బీపీఇడి అర్హత కలిగి ఉండి పదోన్నతి పొందని వ్యాయామ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో పదోన్నతులు కల్పించడం. పేట్ లుగ పనిచేస్తూ 12, 18, 24 సంవత్సరాల ఇంక్రిమెంట్ పొందలేక పోతున్నవారికి ప్రొఫెషనల్ అడ్వాన్స్ టెస్ట్ పాట్ జూలై 2025 లోపు నిర్వహించుట గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగలరు. ఇన్ సర్వీసులో సమ్మర్ కోర్స్ బీపీ.ఇడి,ఎంపీ.ఇడి ట్రైనింగ్ చేయడం గురించి. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. గతంలో పై సమస్యలను రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన , మరొకసారి పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా మా యొక్క విన్నపం. అధ్యక్షులు టీ .విద్యాసాగర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్.

# కాశ్మీర్లో తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** కాశ్మీర్లో భారతీయులపై తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బుధవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మానవతవాదులందరూ ఉగ్రవాదులు పిరికిపంద చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగాభారతీయులమంత ఏకమై ఉగ్రవాదుల నిర్మూలనకు కృషి చేద్దామని సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సిబ్బంది ఫుల్ ఫలితాలు నిల్

## బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది ఫుల్, ఫలితాలు నిల్ కారణాలు ఏమిటి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్న తల్లి తండ్రులు.






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 23.** నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కామారెడ్డి చివరి స్థానం,ఆలాగే బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో కూడా తక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత.దానికి బాధ్యులు ఎవరు అని మీడియా అడిగిన ప్రశ్నకు నీళ్ళు మింగిన జిల్లా అధికారి సలాం ఒకప్పుడు ఉభయ జిల్లాల్లోనే మంచి పేరున్న కళాశాల బాన్సువాడ.ఇక్కడ సీటు దొరకడం కష్టంగా ఉండేది పోటీ బాగా ఉండేది ఇక్కడ చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు కానీ ప్రస్తుతం ఉత్తీర్ణత లో వెనుకబాటు ఈ కళాశాల లో తెలుగు,ఉర్దూ,ఇంగ్లీష్ మీడియం లు ఉన్నాయి ఈ సంవత్సరం తెలుగు మీడియం మొదటి సంవత్సరంలో 59 మంది విద్యార్థులు పరీక్షలో హాజరైతే ,9 మంది మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు 50 మంది ఫెయిల్ అయ్యారు ద్వితీయ సంవత్సరం లో ఇంగ్లీష్ మీడియం 21 మంది పరీక్షకు హాజరైతే,కేవలం 3 మాత్రమే పాసయ్యారు 19 మంది ఫెయిల్ అయ్యారు.ఉర్దూ మీడియం మొదటి సంవత్సరం లో 63 మంది పరీక్షకు హాజరు కాగా,53 మంది ఉత్తీర్ణత సాధించారు ఉర్దూ మీడియం ఉత్తీర్ణత తోనే కాలేజ్ ఓవరాల్ ఉత్తీర్ణత శాతం బాగా వచ్చింది కాగా ప్రస్తుతం జిల్లా అధికారిగా ఉన్న సలాం సార్ బాన్సువాడ జూనియర్ కాలేజ్ కు ప్రిన్సిపాల్ కూడా మరి వెనుకబడటానికి కారణం ఏమిటి పర్యవేక్షణ లోపమా,అశ్రద్ధ చూపడమా,నిర్లక్ష్య వైఖరి రా ఏమిటి ? ఫలితాలు చూస్తే అదే అర్థం అవుతోంది అని విద్యార్థుల తల్లి,తండ్రుల ఆవేదన బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో బోధనా సిబ్బంది పూర్తి స్థాయిలోనే ఉందని,కొందరు విద్యార్థులు ఒక్కొక్క సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారని అంటున్నారు ప్రిన్సిపాల్ సలాం ఇకనుండి బాగా కష్టపడి ఉత్తీర్ణత శాతం పెంచటానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బొల్లారం శ్రీ హాసిణి




**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లాభీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన బొల్లారం సుజాత గిరిధర్ ల ఏకైక పుత్రిక చిరంజీవి బొల్లారం శ్రీహాసిణి.ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో వెలువరించిన ఇంటర్ ఫలితాల్లో 986 అత్యధిక మార్కులతో విజయ దంకా మోగించింది. ఈ సందర్భంగా శ్రీ హాసిణి తల్లిదండ్రులు మాట్లాడుతూ... మొదటి తరగతి నుండి 6వ తరగతి వరకు శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల భీంగల్ లో, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు జగిత్యాల పట్టణ కేంద్రంలోని సూర్య గ్లోబల్ హై స్కూల్లో విద్యనభ్యసించిందని తెలిపారు. తమ కుమార్తె ప్రతిభా పాటవాల్ని గుర్తించిన తల్లిదండ్రులు ఇంటర్ విద్యకై హైదరాబాద్ పట్టణంలోని బాచుపల్లిలో గల శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించిందని వివరించారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత మార్కులు సాధించడం ఆనందంగా ఉందని మీడియాతో తెలిపారు. సుహాసిణి మాతృమూర్తి బొల్లారం సుజాత సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా విధుల్ని నిర్వహిస్తున్నారు. తండ్రి సుదీర్ఘకాలం సత్యసాయి విద్యాసంస్థల పేరుతో ప్రగతి పబ్లిక్ స్కూల్, నందిని హై స్కూల్ పాఠశాలల్ని సమర్థవంతంగా నిర్వహించిన పేరుంది. తల్లిదండ్రులు ఇద్దరు విద్యారంగంలో అపార అనుభవం ఉండడం వలన తమ కుమార్తెను చక్కటి ప్రణాళికతో సంపూర్ణ సహాయ సహకారాల్ని అందజేశారు. భవిష్యత్తులో తమ కుమార్తె మరింత కఠోర శ్రమతో ఉన్నత విద్యల్ని అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన ఆటో డ్రైవర్ కుమార్తె

## అభినందలు తెలిపిన గ్రామస్థులు



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన దివిటీ ప్రణతి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించినట్లు స్థానికులు తెలిపారు.గ్రామానికి చెందిన దివిటి తుకారం దంపతులు తమ కూతురును ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో చేర్పించడంతో కష్టపడి చదివిన విద్యార్థి 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకును కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే వారు కాగా తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న విద్యార్థి ఇష్టంతో చదివి తాను అనుకున్న ఉన్నత శిఖరాలను సాధించినందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఇంటింటి చెత్త రోడ్డుపైకి

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

**రుద్రూర్, (ప్రజాజ్యోతి):** రోడ్లపై చెత్త వేస్తే గ్రామపంచాయతీ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటూ చెత్త వేసిన వారికి అధికారులు ఫైన్లు వేస్తుంటారు. కానీ నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ గ్రామపంచాయతీ దీనికి భిన్నంగా వ్యవహరిస్తోంది. మండలంలోనే మేజర్ పంచాయతీగా రుద్రూర్ ఉన్నప్పటికీ ఇంటింటా చెత్త సేకరణ చేపడుతున్నా తడి, పొడి చెత్తను వేరు చేసి తరలించడం లేదు. రుద్రూర్ నుంచి కోటగిరి వెళ్లే రహదారిలో కాటి వాగు వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చెత్తను పారబోస్తున్నారు. మండల కేంద్రంలో ఇళ్ళు, పరిసరాలు శుభ్రం అవుతున్నాయి తప్ప రహదారులు కాదు. రుద్రూర్ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో వాహనదారులు విపరీతమైన దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డంపింగ్ యార్డు ఉన్నప్పటికీ దాన్ని పంచాయతీ వినియోగించుకోకపోవడం లేదు. చెత్తను కొన్ని రోజులకోసారి కాలబెట్టడంతో దాంతో వచ్చే పొగ, దుర్గంధంతో అనారోగ్యాల బారిన పడే అవకాశాలున్నాయి. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.



# యుద్ధంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లకు శ్రద్ధాంజలి

**రామారెడ్డి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం మోషంపూర్ గ్రామం లో బుధవారం దక్షిణ కాశ్మీరులోని పహాల్గములో జరిగిన ఉగ్రవాద దాడిల 26మంది జవాన్లు అతి భయంకరంగా ముస్లిం టెర్రరిస్ట్ ల చేతిలో మరణించిన భారత జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.శ్రదంజలి ఘటించారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని మోషంపూర్ లొ మౌనం పాటించి శ్రద్ధాంజలి గటించినవారు. దినేష్ గౌడ్, ఆధ్వర్యంలో పాల్గొన్న వారు లచ్చి రెడ్డి,దత్తాద్రి,స్వామి, శేఖర్ గౌడ్,ప్రణయ్,మహేందర్ మనోజ్,అబిలాష్, బన్నీ ఇంకా చిన్నారులు పాల్గొన్నారు.



## దేశం పట్ల అందరు జాతీయ భావం కల్గి ఉండాలి

### పెద్ద కొడపగల్‌లో ఘన నివాళులు

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 23 పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద పహల్గావా దాడిలో మరణించిన యాత్రికులకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో జరిగిన దాడి ఉగ్రవాదుల పిరికిపంద చర్య అని అన్నారు.నిన్న జరిగిన దాడిలో మతం అడిగిమరీ చంపారని పేర్కొన్నారు. గాజలో జరిగిన అల్లర్ల విషయంలో మొరిగిన లౌకికవాదులు, సెక్యులరిజ%శీ% భావజాలం ఉన్న వాళ్ళు, మేధావులు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. భారత్ ప్రభుత్వం ఎప్పుడు ఉగ్రవాదాన్ని తలవంచదని త్వరలోనే కోలుకోలేనంత ప్రతి చర్య ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఉంది సమర్థవంతమైన భారత ప్రభుత్వం ఉంది , హిందువు లందరూ భాషా కులం ప్రాంతం పేరుతో విడిపోతున్నారని కానీ ఉగ్రవాదులు ముఖం పేరుతో చంపుతున్నారని కావున హిందువులందరూ కులాలను పక్కనపెట్టి ఇలాంటి చర్యలను తిప్పి కొట్టాలని సూచించారు. కొవ్వత్తులతో సంతాపం తెలిపి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, బిజెపి నాయకులు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.



## ఇంటర్ రాష్ట్ర స్థాయి టాపర్‌ను సన్మానించిన ఎస్.ఆర్ గాయత్రి కళాశాల

రాజంపేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థిని విశ్వామితి అద్భుత విజయం సాధించారు. హైదరాబాద్‌లోని ఎస్.ఆర్ గాయత్రి కళాశాలలో చదువుతూ, 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఈ విద్యార్థిని తన అసాధారణ ప్రతిభతో జిల్లాకు గర్వకారణమైంది.ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డిలో ఎస్.ఆర్ విద్యా సంస్థల జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకాంత్ విశ్వామితిని ప్రత్యేకంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో విశ్వామితి యొక్క కఠోర శ్రమ, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ, విశ్వామితి యొక్క ఈ విజయం మా సంస్థకు గర్వకారణం. ఆమె పట్టుదల మరియు అధ్యయన నైపుణ్యం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలవడం గొప్ప విషయం. విశ్వామితి మా జిల్లాకు తిరుగులేని కీర్తిని తెచ్చింది అని కొనియాడారు.విశ్వామితి తన విజయానికి సంబంధించి, తన గురువులు, తల్లిదండ్రులు సతీష్ కుమార్, శ్రీపర్ణ, మరియు ఎస్.ఆర్ గాయత్రి కళాశాల సిబ్బంది అందించిన మార్గదర్శనానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణాన్ని తలపించిన

# రైతు మహోత్సవం వేడుక





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఏప్రిల్ 23 : రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు మహోత్సవం వేడుక బుధవారం సాయంత్రం నాటితో ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేయగా, నిజామాబాద్ తో పాటు కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల ఐదు జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం కనిపించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 130 కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను, ఆధునిక సాగు పరికరాలు, అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడిపశువులు తదితర వాటిని స్టాళ్లలో ప్రదర్శించగా, రైతులు ఎంతో ఆసక్తితో తిలకించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ, ఇతర వ్యవసాయ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు మూడు రోజుల పాటు కొనసాగిన వర్క్ షాపులో ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.జానయ్య, వివిధ విభాగాల అధిపతులు శ్రీలత, అంజయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, శివకృష్ణ, శాస్త్రవేత్తలు రాజ్ కుమార్, శ్వేత, రాజశేఖర్, విజయ్, స్వప్న తదితరులు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెళుకువలు, సస్య రక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులు, వాణిజ్య పంటల ఎంపికకు పరిశీలించాల్సిన అంశాలు తదితర విషయాలపై సెషన్ల వారీగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు సైతం రైతు మహోత్సవం వేదిక ద్వారా తమ అనుభవాలు పంచుకున్నారు.

### స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు

కాగా, చివరి రోజైన బుధవారం జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు రైతు మహోత్సవ వేదిక, స్టాళ్లను సందర్శించారు. రైతులు, రైతు ప్రతినిధులతో మమేకం అయ్యి మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మహోత్సవ వేడుక నిర్వహించడం పట్ల హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సాగు విషయాలలో అనేక నూతన విధానాలు, సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకోగలిగామని, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలైన అభ్యుదయ రైతుల అనుభవాలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు తమ పరిశోధనా అనుభవాలను, నేటి సామాజిక వ్యవసాయక స్థితిగతులను మేళవిస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పించారని, పంటల సాగులో నూతన ఒరవడికి, అధిక దిగుబడుల సాధనకు ఈ మేళా ఎంతగానో దోహదపడుతుందని గట్టి నమ్మకాన్ని వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ వేడుక నిర్వహించడం వల్ల స్థానిక రైతులతో పాటు జిల్లాకు అనుకుని ఉన్న కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల రైతులకు కూడా ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్రవేత్తలు కనుగొన్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాగు రంగంలో మెళకువలు, యాంత్రీకరణ తదితర అంశాలపై సైంటిస్టులు, నిపుణులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు అనుబంధ రంగాల ఉత్పత్తులకు సంబంధించిన సుమారు 130 కు పైగా స్టాళ్లను రైతులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, ప్రయోగాత్మక పరిశీలన ద్వారా అవగాహనను పెంపొందించుకోగలిగారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను, నూతన సాగు విధానాల గురించి రైతులు గ్రామాలలో సహచర రైతులకు తెలియజేస్తూ వారిని కూడా అధిక దిగుబడుల సాధన దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ రైతు మహోత్సవానికి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.





# పోషణ పక్షం కార్యక్రమం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 23. బాన్సువాడ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని ప్రమీల పాల్గొనడం జరిగింది , గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారం మరియు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఇవ్వవలసి పోషకాహారం మొదలగు అంశములపై అవగాహన కల్పించడం జరిగింది,%జణూూ% సౌభాగ్య బాన్సువాడ %వీూణూ% , మరియు యూనిసెఫ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మోహన్ ,నరేందర్ %మీూవూ% బీర్కూర్ , పోషన్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రియ, సూపర్వైజర్ లు పాల్గొనడం జరిగింది.